1st ANNIVERSARY
అక్షర దర్బార్
voice of the people
వెల ₹5
www.aksharadarbar.com
గురువారం 6, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :309 | పేజీలు :05

## బీసీ హాస్టల్‌లో కలెక్టర్ తనిఖీ

వసతిగృహంలో సదుపాయాలపై ఆరా..
మెనూ తప్పక పాటించాలని ఆదేశాలు

03



## కుల గణనతో సామాజిక న్యాయం

- ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది
- ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు
- జాతీయ నాయకత్వానికి వేర్వేరుగా లేఖలు

05







# తగ్గిన ఎంపీటీసీలు

- రాష్ట్రంలో గతంలో ఎంపీటీసీ స్థానాలు 5857
- ప్రస్తుతం 5810 కి తగ్గిన ఎంపీటీసీ స్థానాలు
- వరంగల్ లో 4, హనుమకొండలో ఒక స్థానం కట్
- హనుమకొండ జిల్లా కమలాపురంలో అత్యధికం, పరకాలలో అత్యల్పం
- మండలానికి ఐదు ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునర్విభజన
- స్థానిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు వేగవంతం
- మార్చి మొదటి వారంలో ఎన్నికలు జరిగే అవకాశం?

05

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఈనెల పదిహేను లోపు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొద్ది రోజుల క్రితం ప్రకటించారు. ఆ తర్వాత ప్రభుత్వానికి బీసీ కమిషన్ నివేదిక అందింది. దీనిపై రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు, ఇతరుల లెక్కలను వెల్లడించింది. రెండు రోజుల క్రితం జరిగిన శాసనసభ సమావేశం బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం ఆమోదం తెలపకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రకటించారు. ఇదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని అధికార యంత్రాంగానికి సంకేతాలు అందాయి. ఈ క్రమంలో అవసరమైనచోట ఎంపీటీసీ స్థానాల పునర్విభజన ప్రక్రియ కూడా దాదాపు పూర్తయింది. దీంతో రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాలపై స్పష్టత వచ్చింది. గతానికంటే ఇప్పుడు ఎంపీటీసీ స్థానాల సంఖ్య కొంత తగ్గింది. మొత్తానికి మార్చి మొదటి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

–అక్షరదర్బార్, వరంగల్



- అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదే..
- కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగండి
- త్వరలోనే ఉత్తర తెలంగాణలో రెండు భారీ బహిరంగ సభలు
- ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్, దీపాదాస్ దిశానిర్దేశం
- ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ ముఖ్య నేతలు

02

# మెజార్టీపైనే గురి

## స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని, 80 శాతానికి పైగా స్థానాలు కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఇవాళ సీఎం రేవంత్ అధ్యక్షతన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సీఎల్పీ భేటీలో పార్టీ బలోపేతం, ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా మాట్లాడిన సీఎం బీసీలకు 42 శాతం పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టంచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామాల్లో హామీల అమలుకు ముందుడుగు వేయాలని, నిధుల మంజూరుకు మంత్రులను కలవాలని దిశానిర్దేశం చేశారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి




# సంచలనాల అక్షర దర్బార్..

- వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్
- ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

05

అనతికాలంలోనే అక్షరదర్బార్ పత్రిక డిజిటల్ మీడియా రంగంలో అనేక సంచనాలు సృష్టించిందని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ అన్నారు. అక్షరదర్బార్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు హన్మకొండలోని ఓ హోటల్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా వరంగల్ ఏసీపీ నందిరాం హాజరై కేక్ కట్ చేశారు. అక్షరదర్బార్ పాఠకులు, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్రిక ఎండీ, ఎడిటర్ వి.రాజేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, ప్రకాశ్ రావు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కక్కెర్ల అనిల్‌కుమార్, సర్వేశ్ దూదికట్ల, ప్రేమ్‌సాగరెడ్డి, విజయ్‌కుమార్, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

–అక్షరదర్బార్, హన్మకొండ

# ఉరి వేసుకుని ఏఆర్ ఎస్సై ఆత్మహత్య



- బయ్యారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనర్సు
- కుటుంబ కలహాలే కారణం !
- డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపుతున్న వరుస ఘటనలు

04

## ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో పేరు లేదని ఆత్మహత్యాయత్నం

02

దవాఖానలో చికిత్స పొందుతూ మృతి..
బుట్టాయిగూడెం గ్రామంలో విషాదం..

# మెజార్టీపైనే గురి

- స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యం
- అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదే..
- కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగండి
- త్వరలోనే ఉత్తర తెలంగాణలో రెండు భారీ బహిరంగ సభలు
- ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్, దీపాదాస్ దిశానిర్దేశం
- ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ ముఖ్య నేతలు

**అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని, 80 శాతానికి పైగా స్థానాలు కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఇవాళ సీఎం రేవంత్ అధ్యక్షతన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సీఎల్పీ భేటీలో పార్టీ బలోపేతం, ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల



ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా మాట్లాడిన సీఎం బీసీలకు 42 శాతం పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టంచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామాల్లో హామీల అమలుకు ముందుడుగు వేయాలని, నిధుల మంజూరుకు మంత్రులను కలవాలని దిశానిర్దేశం చేశారు.

### త్వరలో రెండు భారీ సభలు

సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేల భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని పేర్కొన్నారుజ. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రధానంగా చర్చించామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారన్నారు. ఫిబ్రవరి రెండో వారంలో రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని మహేష్ గౌడ్ వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ సహా పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే ఢిల్లీ వెళ్తున్నామన్న ఆయన ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని వివరించారు.

### దీపాదాస్ హెచ్చరిక..

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ ఎమ్మెల్యేలపై సీరియస్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఐదున్నర గంటలపాటు జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారంటూ ఎమ్మెల్యేల తీరిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో చేసినా అనుకున్న స్థాయిలో ప్రచారం చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ అంతర్గత విషయాలు బహిరంగ వేదికలపై మాట్లాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు .



## మక్క జొన్న పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండల రైతులు చిట్టిరెడ్డి మహేందర్ రెడ్డి, నత్తి మహేందర్, దైనంపల్లి కుమార్ సుమారు 4 ఎకరాల్లో "హారీస్" గడ్డి మందు పిచికారితో పూర్తిగా నష్టం వాటిల్లిన మక్కజొన్న పంటను వ్యవసాయ అధికారి గంగా జమున గురువారం పరిశీలించారు. 4 ఎకరాల్లో పూర్తిగా పంట నష్టం వాటిల్లిందని, కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి, త్వరలోనే రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## నూతన కమిషనర్ ను కలిసిన మార్క

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన చెల్పూరి వెంకటేష్ ను గురువారం కాంగ్రెస్ నాయకులు మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## పీఎం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో బీజేపీ పరకాల అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు గాజుల నిరంజన్, కాసగాని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్రం బడ్జెట్ రూ.12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన సందర్భంగా పీఎం నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, ఓ బి సి మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి, నాయకులు ఎర్ర రామన్న, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మార్త రాజభద్రయ్య, మిడిదడ్డి నరేష్, భాస్కరాచారి, బండి



మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

రవి, వీర్ల సమ్మయ్య, నాగేల్లిం రంజిత్, పాలకుర్తి తిరుపతి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఓపీ సేవలను ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఆయుష్ ఓపీ సేవలను ప్రారంభించాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆయుష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్ కళాశాలల ప్రిన్సిపాల్, సిబ్బందితో వసతి సౌకర్యం, సిబ్బంది సర్దుబాటు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ సేవలు ప్రారంభించాలని ఆదేశించారు. నర్సింగ్ కళాశాలకు సిబ్బంది సర్దుబాటు, ఫర్నిచర్, పరికరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా, ఆయుష్ అధికారి తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి ఏఈ రవి కిరణ్ రావ్, డీఈఈ



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

రాందేవ్ అగర్వాల్, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ హెబ్సీబా, ఆయుష్ జిల్లా ప్రోగ్రాం అధికారి లియో చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో పేరు లేదని ఆత్మహత్యాయత్నం

### దవాఖానలో చికిత్స పొందుతూ మృతి..

### బుట్టాయిగూడెం గ్రామంలో విషాదం..



అక్షరదర్బార్, ములుగు: ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో తమ పేరు రాకపోవడంతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి దవాఖానలో చికిత్స పొందుతూ మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గత నెల ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. అక్కడకు కొత్తూరు గ్రామానికి చెందిన నాగేశ్వరరావు హాజరయ్యారు. అయితే ఇందిరమ్మ పథకంలో లబ్ధిదారులు పేర్లు చెక్ చేయగా నాగేశ్వరరావు కుటుంబానికి రాలేదు. అధికారులను అడగ్గా భార్య శాంతి అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారని, అలాగే వారికి 5 ఎకరాల భూమి ఉందని అందువల్ల వారి దరఖాస్తును పక్కన పెట్టినట్లు తహశీల్దార్ తెలిపారు. జాబితాలో తన పేరు లేకపోవడంతో మనస్తాపానికి గురైన నాగేశ్వరరావు పురుగుల ముందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.



## సోద రాందాస్ కుటుంబానికి పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ సోదరుడు రామ్ దాస్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉమ్మడి జిల్లా బిల్డర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు (క్రెడాయి) ప్రముఖ వ్యాపారవేత్త శాఖమూరి అమర్, మడికొండ సీఐ పుల్యాల కిషన్ , మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ ఒంటేరు సారయ్య, ఏకు రాజు, మేకల రాజా వీరు, నాయకులు నల్లెల్ల అనిల్ కుమార్, మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు సంపత్, కోడెపాక రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




డప్పులు అందజేస్తున్న ఏకు నవీన్

# వంద డప్పుల బహూకరణ

అక్షరదర్బార్, టేకుమట్ల: టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచి ఏకు మల్లేష్ జ్ఞాపకార్థం అతడి కుమారుడు నవీన్ లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి 100 డప్పులను బహుకరించారు. గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి హాజరై మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ కోసం లక్ష డప్పులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమానికి హైదరాబాద్ లో జరగబోయే సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల నాయకులు, దళిత బిడ్డలందరూ ప్రతి ఒక్కరు డప్పు చేత పట్టుకొని అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. కార్యక్రమంలో ఎంవైఎస్ జిల్లా అధ్యక్షుడు మంద తిరుపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్, కన్నూరి సారయ్య, అక్కల రాజయ్య, ఎమ్మార్పీ ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్, ఎంఎస్ పి మండల ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య , అక్కల భద్రయ్య, బోయిని శ్రీకాంత్, బోయిని రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఇసుక లారీ ఢీ

## వ్యక్తికి తీవ్రగాయాలు

అక్షరదర్బార్, కాటారం: కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి అంబేద్కర్ కూడలిలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. కాటారం ఎస్సై అభినవ్, స్థానికుల కథనం ప్రకారం... కాటారం పేరిధి సబ్ స్టేషన్ పల్లె గ్రామానికి చెందిన తోట రవి వ్యక్తిగత పనిమీద గురువారం మధ్యాహ్నం గారేపల్లి అంబేద్కర్ కూడలికి వచ్చి తిరిగి బైక్ పై ఇంటికి వెళ్తున్నాడు. అదేసమయంలో కాళేశ్వరం నుంచి హైదరాబాదుకు ఇసుక లోడుతో వెళుతున్న లారీ ఢీకొనడంతో తోట రవి రెండు కాళ్లు టైర్ల కింద పడి నుజ్జునుజ్జయింది. దీంతో ఆగ్రహానికి గురైన ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున అంబేద్కర్ కూడలి వద్ద ఆందోళనకు దిగారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో విషయం తెలుసుకున్న కాటారం ఎస్ఐ అభినవ్ ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో సద్దుమణిగింది.

# బీసీ హాస్టల్ ను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ రెడ్డికాలనీలోని తెలంగాణ ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని, మెనూ పట్టికను పరిశీలించారు. వంట సామగ్రి భద్రపరిచిన స్టోర్ రూం తనిఖీ చేశారు. భోజనశాలను పరిశీలించి వివరాలను బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పరాణిని అడిగి తెలుసుకున్నారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యా ప్రగతి, వసతి గృహంలో కల్పిస్తున్న సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహానికి దోమలు రాకుండా మెష్ ను ఏర్పాటు చేయించాలన్నారు. అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- వంచనగిరి ప్రభుత్వ మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ


వంట గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

అక్షరదర్బార్, వరంగల్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతతో రుచికరంగా లేదని, ఉడకని గ్రుడ్లు అందిస్తున్నారని, 300 మంది విద్యార్థులుండగా భోజనం బాగలేనందున సుమారు 70 మంది విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తీసుకొస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. బియ్యంలో పురుగులను గుర్తించి ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారం రోజుల్లో లోపాలను సరిచేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతో పాటు కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్రంలో బిసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీ సమావేశాల్లో చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్నం మల్లారెడ్డి ఆధ్వర్యంలో నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాయపర్తి గ్రామ కమిటీ అధ్యక్షులు మారం దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గాదె శంకరయ్య, కడారి సమ్మయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెలుమల్ల సురెందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్ల రమేష్, నారగానీ శ్రీనివాస్, చిదిరిక కోటి, గాదె వెంకటస్వామి, సీనియర్ నాయకులు కోడెపాక సుదర్శన్, లింగయ్య, నవీన్, భద్రయ్య, మొగిలి, బాబు, కృష్ణ, మాట్ల రాజు, ప్రసాద్, మార్త సారయ్య , మేదర చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాగూర్ల వెంకటేశ్వర్లు

# నాగుర్ల పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రేవూరి విజయ పాల్ రెడ్డి తండ్రి రేవూరి వెంకటరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ దామెర మొగిలి, నడికూడ మాజీ ఎంపీపీ చందా కుమార్ స్వామి, నాగూర్ల సంతోష్ సంతోష్, నాగూర్ల యువసేన నాయకులు బాదరగాని రాకేష్, ప్రభు నరసింహ రావు, జూపాక భాస్కర్, లాండే రాజు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు

# మాజీ సర్పంచ్ కుటుంబానికి తక్కెళ్లపల్లి పరామర్శ..

అక్షర దర్బార్ మహబూబాబాద్ : మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి ఇటీవల మరణించగా, గురువారం ఆమె చిత్రపటానికి ఎమ్మెల్సీ రవీందర్ రావు పూలువేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు

# తాగు నీటి సమస్యలపై స్పెషల్ డ్రైవ్

అక్షరదర్బార్, టేకుమట్ల: వేసవి కాలం సమీపిస్తుండడంతో మండలంలో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీవో సురేష్, ఆండబ్ల్యూఎస్ ఏఈ హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పెద్దంపల్లి, పంగిడిపల్లి, ఆశిరెడ్డిపల్లి గ్రామాల్లో వాటర్ ట్యాంక్ పరిసరాలను, గ్రామాల్లో ఆపరేటర్ల ద్వారా జరిగే క్లోరినేషన్ తనిఖీ చేశారు. బల్క్ సప్లై వివరాలను తెలుసుకుని, వేసవిలో నీటి ఎద్దటిని ఎదుర్కోనేందుకు అదనపు తాగు నీటి వనరులను గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని తాగునీటికి సంబంధించిన రికార్డులను వారు తనికి చేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సురేష్, ప్రవీణ్, శారద, కారోబార్లు, పంప్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు పురస్కారాలు

- డాక్టర్ టీవీ సమ్మయ్యకు ఉత్తమ పాత్రికేయ జీవిత సాఫల్య పురస్కారం
- అందజేసిన యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ

అక్షరదర్బార్, చిట్యాల: సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ టీవీ సమ్మయ్యగౌడ్, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత కాట్రేవుల ఐలయ్యలకు చిట్యాల ప్రెస్ క్లబ్ లో గురువారం యునైటెడ్ ఫర్ ఆర్టీఐ జిల్లాశాఖ ఘనంగా సత్కరించి పురస్కారాలను అందజేసింది. సీనియర్ జర్నలిస్టు, రచయిత టీవీ సమ్మయ్యగౌడుకు యునైటెడ్ ఫర్ ఆర్టీఐ ఈసందర్భంగా ఉత్తమపాత్రకేయ జీవిత సాఫల్య అవార్డును అందించి సత్కరించింది. ఏషియన్ ఇంటర్నేషనల్ అండ్ రిసర్చ్ స్ఫూర్తి అకాడమీ(న్యూఢిల్లీ) హైదరాబాద్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ గత డిసెంబర్ 28 న ఆయనకు అరుదైన గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు జీవిత సాఫల్య అవార్డును ఆర్టీఐ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిచర్లపల్లి వెంకటేష్ గౌడ్ అందించారు. చిట్యాల ప్రజాపక్షం సీనియర్ జర్నలిస్ట్ కాట్రేవుల ఐలయ్యకు ఆ సంస్థ గత అక్టోబర్ 22న రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందజేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అవార్డు గ్రహీతలిద్దరిని చిట్యాల ప్రెస్ క్లబ్ వేరు వేరుగా ఘనంగా శాలువాలతో సత్కరించింది. సీనియర్ జర్నలిస్టు రాళ్లబండి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వీఐజేయు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ లతో పాటు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు యండి రఫీ, మొగుళ్ళపల్లి మాజీ ఎంపీపీ మందస్వామి, జర్నలిస్టులు రవి కిరణ్(చిరంజీవి), మహేందర్, శరత్, నరేష్ లను యునైటెడ్ ఫోరంఫర్ ఆర్టీఐ జిల్లా ప్రదాన కార్యదర్శి చర్లపల్లి వెంకటేష్ గౌడ్ ఈసందర్భంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ప్రాంతానికి చెందిన దసరపు నరేష్ కళాబృందం ఆలపించిన గీతాలు అందరిని అలరించాయి.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# అద్దెకిచ్చిన క్వార్టర్స్‌కు విద్యుత్ కట్

- నీటి సరఫరాను నిలిపివేసిన అధికారులు
- రామప్ప కాలనీలో 938 క్వార్టర్స్ తనిఖీ పూర్తి
- 291 క్వార్టర్స్ ను అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులు
- 115 క్వార్టర్స్ కు తాళాలు వేసి పరార్
- అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులందరికీ పీనల్ రెంట్ కట్ చేయాలని యజమాన్యం నిర్ణయం
- తదుపరి చార్జిషీట్లు అందజేసి సంస్థాపరమైన విచారణ, చర్యలు
- క్వార్టర్స్ రాని ఉద్యోగుల్లో చిగురుస్తున్న ఆశలు
- కొనసాగుతున్న తనిఖీలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి సంస్థ తమకి కేటాయించిన క్వార్టర్స్ ను సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులపై సింగరేణి యాజమాన్యం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ముందుగా సింగరేణి యేతరులకు అద్దెకిచ్చిన సింగరేణి క్వార్టర్స్ కు సింగరేణి అధికారులు విద్యుత్ , నీటి సరఫరాను నిలుపుదల చేశారు.దీంతో ప్రైవేట్ వారికి అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులకు ఎటు పాలు పోవడం లేదు సింగరేణి సంస్థ నిబంధనలకు విరుద్ధంగా భూపాలపల్లి ఏరియా నుండి బదిలీ అయి పోయిన సింగరేణి ఉద్యోగులు సంస్థ తమకు కేటాయించిన క్వార్టర్లు సంస్థకు అప్పగించకుండా అద్దెకు ఇచ్చిన విషయము అదే విధంగా భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న కొందరు సింగరేణి ఉద్యోగులు సైతం నిబంధనలకు విరుద్ధంగా తోటి ఉద్యోగులతో పాటు, ప్రైవేటు వారికి క్వార్టర్లను అద్దెకు ఇచ్చిన విషయమై. అక్షర దర్బార్ గత కొద్ది రోజులుగా వరుస కథనాలు వచ్చిన విషయము విధితమే. ఈ విషయమై భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి రెండు తనిఖీ బృందాలను నియమించి గత కొద్ది రోజులుగా తనిఖీ చేయిస్తున్నారు. తనిఖీలు కూడా సవ్యంగా జరిగే విధంగా ఏరియా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. మొదట భూపాలపల్లి ఏరియాలోని డబుల్ బెడ్ రూమ్ ఉన్న సింగరేణి క్వార్టర్స్ (రామప్ప కాలనీ) సముదాయములో తనిఖీలు కొనసాగిస్తున్నారు. గురువారం వరకు 938 క్వార్టర్లను బృందాలు తనిఖీ చేశాయి. ఇందులో 532 మంది సింగరేణి ఉద్యోగులు తమకు సంస్థ కేటాయించిన క్వార్టర్స్ లో వారే ఉంటున్నారు. 291 మంది సింగరేణి ఉద్యోగులు తమకు కేటాయించిన క్వార్టర్స్ ను తోటి సింగరేణి ఉద్యోగులకు,సింగరేణియేతరులకు అద్దెకివ్వగా, మరో 115 క్వార్టర్స్ తాళాలు వేసి తనిఖీ బృందాలకు దర్శనమిచ్చాయి. తాళాలు వేసిన వాటిలో మెజార్టీ క్వార్టర్స్ లలో అద్దెకు ఉన్నవే ఉంటాయని అందులో ప్రైవేటు వారే ఎక్కువగా ఉండి ఉంటారని సింగరేణి కార్మిక వర్గంలోనే చర్చోప చర్చ జరుగుతుంది. అద్దెకిస్తున్న సింగరేణి ఉద్యోగులు సంస్థ ఇస్తున్న హెచ్ఆర్ఏ తీసుకుంటే సంస్థ క్వార్టర్స్ తమకు తమకు వస్తాయని క్వార్టర్స్ రాని సింగరేణి ఉద్యోగుల్లో సంస్థ నివాస వసతి వస్తుందని ఆశలు చిగురిస్తున్నాయి.

### విద్యుత్ నీటి సరఫరా నిలిపి వేశాం

సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులపై యాజమాన్యం అంచలంచెలుగా చర్యలు చేపట్టింది మొదటగా ప్రైవేటు వారికి అద్దెకిచ్చిన క్వార్టర్లకు విద్యుత్ ,నీటి సరఫరాను నిలుపుదల చేశాం . ప్రైవేటు వారికి తమకు కేటాయించిన క్వార్టర్స్ ను అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులకు నోటీసులు కూడా అందించాం పీనల్ రెంట్ కట్ అవుతుంది. క్వార్టర్స్ అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులకు నోటీసులు ఇచ్చి పీనల్ రెంట్ ను యాజమాన్యం కట్ చేస్తుంది. అద్దెకిచ్చిన వారందరికీ చార్జిషీట్లు ఇచ్చి సంస్థాపరమైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సంస్థ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారికి ఎవరికి మినహాయింపులు ఉండవు.

- ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి

### నివాస వసతి లేని ఉద్యోగులు వెయ్యికి పైనే..

భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగుల్లో సింగరేణి సంస్థ క్వార్టర్స్ సౌకర్యము నోచుకోని సింగరేణి ఉద్యోగులు వెయ్యికి పైనే ఉన్నట్లు సమాచారం. సింగరేణి సంస్థ అద్దెకిస్తున్న సింగరేణి ఉద్యోగులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటే పై సంస్థ నివాస లేని సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ సౌకర్యము లభిస్తుంది. గెలిచిన సింగరేణి కార్మిక సంఘాల నేతలు సైతం ఆలోచించాల్సిన అవసరం ఉంది. అదే నివాస లేకుండా చాలీచాలని వసతులతో ప్రైవేటు ఇండ్లలో అద్దెకుంటున్న వెయ్యికి పైగా ఉన్న సింగరేణి ఉద్యోగులు వేసిన ఓట్లు, వారివి ఓట్లు కాదా అన్నదే ఇక్కడ మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఇది కార్మిక వర్గంలో తీవ్ర చర్చ కూడా జరుగుతుంది అవసరం లేకుండా అద్దెకిచ్చుకుంటున్న వారికి ఎందుకు క్వార్టర్స్ ఇవ్వాలనేదే క్వార్టర్స్ సౌకర్యం లేని సింగరేణి ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

# నర్సంపేట వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్

అక్షర దర్బార్, నర్సంపేట : ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం కలెక్టర్ సందర్శించారు. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది విషయాలు తన దృష్టికి వచ్చాయని, శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని, ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణలోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టివివిపి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాల తో పాటు వైద్య కళాశాలలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లపై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్, ప్రొఫెసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రౌతు హరిక్రిష్ణ

# మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలు సరికావు

### పంబాల కుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు రౌతు హరికృష్ణ

అక్షర దర్బార్, దుగ్గొండి : మరుగునపడిన పంబాల కులాన్ని ఎస్సీ వర్గీకరణలో భాగంగా 'ఏ' కేటగిరిలో చేర్చడంపై మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వరంగల్ జిల్లా పంబాల కుల సంఘం అధ్యక్షుడు రౌతు హరికృష్ణ అన్నారు. గురువారం దుగ్గొండి మండలం మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'ఏ' గ్రూపులో ఉన్న పంబాల కులాన్ని ఇంకా మరుగునపడేసేలా కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పంబాల కులం మీద మందకృష్ణ మాదిగతో పాటు మాజీ ఎంపీ వెంకటేష్ నేత చేసిన వ్యాఖ్యలను పంబాల కులం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంబాల కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రాజయ్య, జిల్లా గౌరవ సలహాదారులు గడ్డం మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ లింగమూర్తి, ప్రచార కార్యదర్శి మేదరి సురేష్, పంబాల నాయకులు బోడ దిలీప్, బోడ కిరణ్, బోడ రాజయ్య, మేదరి వీరమల్లు, మేదరి విజయ్, గడ్డం నరేందర్, బోడ చిన్న తిరుపతి, బోడ రాజనర్స్, బోడ రాజీరు, తదితరులు, పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

### రౌడీ షీటర్లకు ఏసీపీ కౌన్సెలింగ్



అక్షరదర్బార్, వరంగల్: ప్రజా శాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ రౌడీషీటర్లను హెచ్చరించారు. వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు గురువారం మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘీక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని ఏసీపీ మధుసూదన్ కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని అన్నారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిలింగ్ లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్స్ ఎస్ రాజు, కె.శ్రీధర్, ఎం. రంజిత్ కుమార్, జి బాబులాల్, ఎల్. పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఏఆర్ ఎస్సై ఆత్మహత్య

- బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనర్సు
- కుటుంబ కలహాలే కారణం !
- డిపార్ట్మెంట్‌లో కలకలం రేపుతున్న వరుస ఘటనలు



అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రాలో ఏఆర్ ఎస్సై స్వర్ణపాక లక్ష్మీనర్సు (38) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రస్తుతం తను ఉండే నివాసంలోనే ఉరి వేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం పోలీస్ స్టేషన్లో ఏఆర్ ఎస్సైగా పనిచేస్తున్న లక్ష్మీ నర్సు స్వస్థలం అదే జిల్లా ఇల్లందు మండలం మాణిక్యపురం. మృతుడి భార్య సునీత గోవిందరావుపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా ఎస్సైలు వరుస ఆత్మహత్యలు డిపార్ట్మెంట్‌లో కలకలంరేపుతున్నాయి.



# తగ్గిన ఎంపీటీసీలు స్థానాలు

- రాష్ట్రంలో గతంలో ఎంపీటీసీ స్థానాలు 5857
- ప్రస్తుతం 5810 కి తగ్గిన ఎంపీటీసీ స్థానాలు
- వరంగల్ లో 4, హన్మకొండలో ఒకటి కట్
- కమలాపురంలో అత్యధికం, పరకాలలో అత్యల్పం
- మండలానికి ఐదు ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునర్విభజన
- పెరగనున్న ఎంపీపీ, జడ్పీటీసీలు
- మార్చి మొదటి వారంలో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం?

అక్షరదర్బార్, వరంగల్ : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఈనెల పదిహేను లోపు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొద్ది రోజుల క్రితం ప్రకటించారు. ఆ తర్వాత ప్రభుత్వానికి బీసీ కమిషన్ నివేదిక అందింది. దీనిపై రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు, ఇతరుల లెక్కలను వెల్లడించింది. రెండు రోజుల క్రితం జరిగిన శాసనసభ సమావేశం బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం ఆమోదం తెలపకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రకటించారు. ఇదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని అధికార యంత్రంగానికి సంకేతాలు అందాయి. నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా సకల ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఆదేశాలు అందాయి. దీంతో ఇప్పటికే ఓటర్ల జాబితాలను సిద్ధం చేసిన అధికారులు ఎన్నికల ఏర్పాట్లలో తలమునకలయ్యారు. మొదట పరిషత్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందనే వార్తలతో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లను వేగవంతం చేశారు. ఈ క్రమంలో అవసరమైనచోట ఎంపీటీసీ స్థానాల పునర్విభజన ప్రక్రియ కూడా దాదాపు పూర్తయింది. దీంతో రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాలపై స్పష్టత వచ్చింది. మొత్తానికి మార్చి మొదటి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

### - మండలం వారీగా...

హనుమకొండ జిల్లాలో ఆత్మకూరులో 9, భీమదేవరపల్లిలో 14, వేలేరులో 6, ఎల్కతుర్తిలో 12, పరకాలలో 5, నడికూడలో 10, దామెరలో 8, శాయంపేటలో 12, ధర్మసాగర్ లో 13, ఐనవోలులో 13, కమలాపురంలో 18, హసన్ పర్తిలో 9 ఎంపిటిసి స్థానాలు ఉన్నట్లు తెలిసింది. వరంగల్ జిల్లాలో వర్ధన్నపేటలో 11, పర్వతగిరిలో 14, రాయపర్తిలో 16, గీసుగొండలో 9, సంగెంలో 14, నర్సంపేటలో 7, నల్లబెల్లిలో 11, నెక్కొండలో 16, చెన్నారావుపేటలో 11, ఖానాపురంలో 9, దుగ్గొండి లో 12 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు సమాచారం. హనుమకొండ జిల్లాలో కమలాపురం, వరంగల్ జిల్లాలో నెక్కొండ, రాయపర్తి మండలంలో అత్యధిక ఎంపీటీసీ స్థానాలు ఉండటం గమనార్హం.

### - వివిధ కారణాలవల్ల

రాష్ట్రంలో వివిధ కారణాలవల్ల ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గినట్లు తెలుస్తుంది. కొన్ని గ్రామపంచాయతీలు కొత్తగా మునిసిపాలిటీలుగా ఆవిర్భవించటం, మరికొన్ని గ్రామపంచాయతీలు జీహెచ్ఎంసీతోపాటు కొన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో ప్రభుత్వం ఎంపీటీసీ స్థానాల పునర్విభజన చేపట్టింది. దీంతో కొన్ని ఎంపీటీసీ స్థానాల్లో గ్రామాలు కూడా మారాయి. అలాగే ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాలు కచ్చితంగా ఉండాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు గతంలో రెండు ఎంపీటీసీ స్థానాలు మాత్రమే ఉన్న భూపాలపల్లి జిల్లాలోని పలిమెల వంటి మండలంలో ఎంపీటీసీ స్థానాల సంఖ్య ఐదుకు పెరిగింది. మొత్తానికి గ్రామాల విలీనం, కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు వంటి కారణాలతో రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాలు 5857 నుంచి 5810 కి తగ్గినట్లు తెలుస్తుంది. అంటే 47 ఎంపీటీసీ స్థానాలు కనుమరుగైనట్లు సమాచారం. ఇక రాష్ట్రంలో 570 ఎంపీపీలు, జెడ్పీటీసీ, 32 జెడ్పీ స్థానాలు ఉండటం గమనార్హం.

### - ఉమ్మడి వరంగల్ జిల్లాలో...

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. వరంగల్ జిల్లాలో గతంలో 134 ఉన్న ఎంపీటీసీ స్థానాలు ప్రస్తుతం 130కి తగ్గాయి నర్సంపేట మండలంలో 8 గ్రామ పంచాయతీలు నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం కావడం వల్ల ఈ మండలంలో గతంలో ఉన్న ఎంపీటీసీల సంఖ్య 11 నుంచి 7కు తగ్గింది. ఈ మండలంలో ఎంపీటీసీ స్థానాల పునర్విభజన జరిగింది. ఈ జిల్లాలో ఎంపీటీసీ స్థానాల సంఖ్య 134 నుంచి 130 కి తగ్గింది. హనుమకొండ జిల్లాలో వేలేరు మండలంలోని కన్నారం గ్రామ పంచాయతీ సిద్దిపేట జిల్లాలో విలీనం కావడం వల్ల ఎంపీటీసీ స్థానం ఒకటి తగ్గింది. జిల్లాలో 130 నుంచి 129కి తగ్గినట్లు అధికారులు తెలిసింది. భూపాలపల్లి జిల్లాలో గోరికొత్తపల్లి, ములుగు జిల్లాలో మల్లంపల్లి మండలం కొత్తగా ఏర్పడటం వల్ల ఈ జిల్లాల్లో ఒక్కో ఎంపీపీ, జడ్పీటీసీ స్థానం పెరిగింది.





మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

# కుల గణనతో సామాజిక న్యాయం

- ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది
- ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు
- జాతీయ నాయకత్వానికి వేర్వేరుగా లేఖలు

అక్షరదర్బార్, హన్మకొండ: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలకు సోనియా, రాహుల్ గాంధీకి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ గురువారం లేఖ రాశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీ కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా శ్రమించారని వెల్లడించారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు మరింత న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న మేరకు ఈ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పునరుద్ఘాటించారు. ఈ మొత్తం బీసీ సర్వే ప్రక్రియలో పార్టీ, ప్రభుత్వపరంగా కాంగ్రెస్ అధినాయకత్వం చాలా సహకరించిందని అన్నారు.. అందుకు కృషి చేసిన ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు జాతీయ నాయకత్వానికి వేర్వేరుగా లేఖలు రాశారు.



# సంచలనాల అక్షరదర్బార్..



* వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్
* ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

అక్షరదర్బార్, హన్మకొండ: అనతికాలంలోనే అక్షరదర్బార్ పత్రిక డిజిటల్ మీడియా రంగంలో అనేక సంచనాలు సృష్టించిందని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ అన్నారు. అక్షరదర్బార్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు హన్మకొండలోని ఓ హోటల్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా వరంగల్ ఏసీపీ నందిరాం హాజరై కేక్ కట్ చేశారు. అక్షరదర్బార్ పాఠకులు, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్రిక ఎండీ, ఎడిటర్ వి. రాజేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కక్కెర్ల అనిల్‌కుమార్, సర్వేశ్ దూదికట్ల, ప్రేమ్‌సాగరెడ్డి, విజయ్‌కుమార్, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ట్రైనీ ఎస్ఐ రామ్మోహన్

అక్షర దర్బార్,శాయంపేట : మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రైనింగ్ ఎస్సై రామ్మోహన్ అన్నారు. శాయంపేట మండలం మందారిపేట గ్రామంలో 'డ్రంక్ అండ్ డ్రైవ్' నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్సై మాట్లాడుతూ.. వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులకు సూచించారు. సురక్షితంగా వాహనదారులు గమ్యాన్ని చేరుకోవాలని, వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని, లేనట్లయితే తగిన జరిమానా విధిస్తామని టి.ఎస్.ఐ రామ్మోహన్ ద్విచక్ర వాహనదారులకి తెలిపారు. అతివేగంతో వాహనం నడిపొద్దని, త్రిబుల్ రైడ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరితో పాటు ఏఎస్ఐ కుమారస్వామి, నవీన్, ఖలీల్ ఉన్నారు